

హ్యాపీ..హ్యాపీగా..

జిల్లా వ్యాప్తంగా న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజకీయ ప్రముఖుల ఇళ్లు అభిమానులు, అధికారగణంతో కిటకిటలాడాయి. తమ అభిమాన నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచే కార్యకర్తలు, నాయకులు బారులు తీరారు..

వార్తలు..8లో



ఆలయం బయట దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు



అయినవిల్లి కిటకిట

అయినవిల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విఘ్నాలు తొలగించే దైవం ఆది గణపతి అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా విఘ్నేశ్వరస్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. వాహనాల రద్దీ నెలకొంది. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక దర్శనాలు రద్దు చేసి భక్తులకు ఉచిత దర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పార్కింగ్‌కు అవకాశం లేక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలమూరుకు చెందిన సబ్బెళ్ల వెంకటగోపిరెడ్డి కుటుంబ సభ్యులు అన్నప్రసాద ట్రస్టుకు రూ.10,400, విశాఖపట్నానికి చెందిన చీమలపాటి రామభరద్వాజ్ కుటుంబ సభ్యులు రూ.10,501 విరాళంగా అందజేశారు. సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించారు.



రామచంద్రపురంలో మంత్రి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీవో అఖిల

దేవాలయ భూములకు రెక్కలు

● పరాయి వ్యక్తుల చేతుల్లో 10.50 ఎకరాలు ● భూముల రీసర్వేలో బట్టబయలు



తాపేశ్వరంలో దేవదాయ భూములు

మండపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన భూములకు రెక్కలు వస్తున్నాయి. దేవాలయాల్లో స్వామి వారికి సేవలు చేసుకునే కుటుంబాలకు సంబంధించి పూర్వం అందించిన మద్దెలనౌకరి, బోగం నౌకరి భూ ములు అన్యాక్రాంతమయ్యాయని అధికారులు గుర్తి ంచారు. ఈ మేరకు దేవదాయ భూములు తమకు అప్పగించాలని ఆ శాఖ రెవెన్యూ శాఖను కోరింది. మండపేట మండలం తాపేశ్వరం గ్రామంలో శ్రీఅగస్తేశ్వర స్వామి వారికి 23 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూములన్ని దేవదాయ శాఖకు చెందినవే. గ్రామంలో అగస్తేశ్వర స్వామివారికి సేవలు చేసుకునే మద్దెలనౌకరి, బోగం నౌకరిలకు ఆ భూములు దఖలు చేసినట్లు రికార్డుల్లో ఉంది. అయితే ఇలా మొత్తం 10.50 ఎకరాలు వేరే వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ కావటం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు రైతులు ఈ భూములు తమవేనని చెబుతున్నారు. కానీ ఇక్కడ దేవదాయ శాఖ రెవెన్యూ రికార్డుల్లో మాత్రం అగస్తేశ్వరస్వామివారికి చెందిన భూములుగా చెబుతున్నారు. మద్దెల నౌకరి, బోగం నౌకరి పేరిట అవి ఉన్నాయని గుర్తించారు. అయితే మద్దెల నౌకరి, బోగం నౌకరి ఇద్దరిలో ఎవరు కూడా భూములు అనుభవించటం లేదని ప్రభుత్వ రీసర్వేలో తేలింది. దీంతో సదరు భూములను పలువురు రైతులు కొనుగోలు చేసి పండించుకుంటున్నారు. తాపేశ్వరం అగస్తేశ్వరస్వామి వారికి చెందిన సర్వే నెంబరు 276-2లో 2.3 ఎకరాలు, నలుగురు రైతులు, 244 సర్వే నెంబరులో 1.9 ఎకరాలు, ముగ్గురు రైతులు.. 245-4లో 0.16 సెంట్ల భూమి ఒకరు..సర్వే నంబరు 226-1 ఒకరు, 277-2లో 1.64 ఎకరాలు, ముగ్గురు రైతులు, 105-2లో 0.55 ఎకరాలు, ఒక రైతు, 106-2లో 1.34 ఎకరాలు ఒకరైతు, 184 సర్వే నెంబరులో 0.75 ఎకరాలు, ఒక రైతు, 387-2 0.12 ఎకరాలు, ఒక రైతు..సర్వే నెంబరు 276లో 1.26 ఎకరాలు, నలుగురు రైతులు, 277-4 సర్వే నెంబరులో 0.18 ఎకరాలు ఇద్దరు రైతులు, సర్వే నెంబరు 152-5లో 1.05 ఎకరాలు ఒక రైతు ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇలా అగస్తేశ్వరస్వామికి చెందిన భూమి దేవదాయ శాఖ 22ఏ లో రిజిస్ట్రేషన్ జరిగేందుకు వీలు లేకుండా నిషిద్ధ జాబితాలో ఉంచింది. కానీ ఇక్కడ మద్దెలనౌకరి, బోగం నౌకరిపేరిట ఇచ్చిన భూములు ఏకంగా 10.50 ఎకరాలు పలువురు రైతుల పేరిట రిజిస్ట్రేషన్ జరిగిపోవడం గమనార్హం. చాలా కాలం నుంచి రైతులు దేవదాయ భూములు పంటలు పండించుకుని అను భవిస్తున్నారు. ఈ ఏడాది జులైలో నిర్వహించిన భూ రీసర్వేలో దేవదాయ శాఖకు చెందిన భూబాగోతం బట్టబయలైంది. కోట్లు విలువ చేసే దేవదాయ భూములను నౌకరిలు అనుభవించేందుకు తప్ప విక్రయించుకునే హక్కులేదు. కానీ ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా భూవిక్రయాలు జరిగిపోయాయి. కానీ ఆ రిజిస్ట్రేషన్లు చెల్లవని, రెవెన్యూ భూరికార్డుల్లో మాత్రం స్వామివారికి చెందిన భూమి నౌకరిలు పండించుకునేందుకు మాత్రమేనని పొందుపరిచి ఉంది. కాని ఇప్పుడు ఆ పేరు మీద ఎవరు సేవ చేసి పండించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. దీంతో తమ భూమి కొలతల్లో తేడాలు వస్తున్నాయని దేవదాయ శాఖ రెవెన్యూ శాఖకు పలు దఫాలు ఫిర్యాదు చేయటంతో చివరకు రీసర్వేలో వాస్తవ విషయం బయట పడింది. మొత్తం మీద తాపేశ్వరంలో అన్యాక్రాంతమైన అగస్తేశ్వరస్వామి వారికి చెందిన నౌకరీల భూమి కొనుగోలు చేసిన రైతులకు చెందదని, అది దేవదాయ ధర్మ దాయ శాఖకు చెందుతుందని అధికారులు చెబుతుండగా భూమిని కొనుగోలు చేసి తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుని అనుభవిస్తున్న రైతులు మాత్రం చాలా ఏళ్ల నుంచి తాము కొనుగోలు చేసుకున్న భూమిలో పంట పండించుకుంటున్నామని తమ భూమి తమకు ఇప్పించాలని రైతులు దేవదాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

ఓడలరేవు తీరం అభివృద్ధి జరిగేనా?



అల్లవరం మండలం ఓడలరేవు బీచ్‌లో పర్యాటక కేంద్రం అభివృద్ధికి 2017లో వేసిన శిలాఫలకం



వెక్కిరిస్తున్న శిలాఫలకం
వెనక్కిమళ్లిన రూ.కోటి నిధులు
నిర్లక్ష్యంపై పర్యాటకుల ఆగ్రహం..

నిత్యం వందలాది మంది పర్యాటకులతో సందడిగా ఉండే అల్లవరం మండలం ఓడలరేవు బీచ్ పర్యాటక కేంద్రం ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి సాక్ష్యంగా మిగిలింది. అందమైన ఇసుక తిన్నెలు, సరుగుడు చెట్లు, మరో పక్క ఓఎన్జీసీ టెర్మినల్స్‌తో ఆ గ్రామం అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. అయినా ఎందుకో అభివృద్ధిలో వెనుకపడింది..

సుందర తీరం అభివృద్ధిపై నిర్లక్ష్యపు నీడలు

అల్లవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సుదూర ప్రాంతాల నుంచి ప్రతి రోజు వందలాది మంది పర్యాటకులు ఓడలరేవు బీచ్‌ను సందర్శిస్తుంటారు. కార్తీకమాసంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాల నుంచి ఓడలరేవు బీచ్‌కు చేరుకుని కుటుంబాల సమేతంగా గడిపి స్నానాలు ఆచరిస్తారు. యువతి, యువకులకు ఓడలరేవు బీచ్ సందర్శన సంతోషదాయకమే. ప్రతి ఏటా ఓడలరేవు తీరంలో కైట్ ఫెస్టివల్ పేరిట గాలిపటాల పోటీలకు వందలాదిగా పోటెత్తుతారు. ఓడలరేవు సాగరతీరంలో అందాలతో అనేక సినిమాలు షూటింగ్‌లు జరుగుతుంటాయి ఇక్కడ. తీరంలో ప్రైవేటు సముద్ర బీచ్ రిసార్ట్స్ నుంచి పర్యాటకులు అందాలను తిలకిస్తారు. ఓడలరేవులో మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసి సీఐ, ఎస్ఐలతో పాటు మెరైన్ పోలీసులు తీరంలో గస్తీ కొనసాగిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఓడలరేవు పర్యాటక కేంద్రం అభివృద్ధికి నోచుకోక ఎన్నికల హామీగా నిలిచింది. 2017లో అప్పటి టీడీపీ పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు రూ.కోటి నిధులతో ఓడలరేవు పర్యాటక కేంద్రం ఏర్పాటుకు వేసిన శిలాఫలకం సాక్ష్యంగా నిలిచింది. ఇక్కడ అభివృద్ధి శూన్యమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తీర ప్రాంత రక్షణ కొరవడి పర్యాటక కేంద్రం నిధులు వెనక్కివెళ్లాయి. టీడీపీ కూటమి పాలనలో పర్యాటక కేంద్రం అభివృద్ధి సాధిస్తుందా, లేదా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రకృతి అందాలతో ఉండే ఓడలరేవు సముద్ర తీరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్లకు పలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



హరిదాసుల సందడి

మలికిపురం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వీధుల్లో హరిదాసులు సందడి చేస్తున్నారు. పలు గ్రామాల్లో హరిదాసులు కొందరు కాలినడకన, మరి కొందరు మోటారు సైకిళ్లపై ఇంటింటా తిరుగుతూ హరినామ సంకీర్తనలు ఆలపిస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో దేవగుప్తం సొసైటీ సీఈవో మృతి

వార్త..7లో

4న పి.గన్నవరంలో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

కలెక్టర్ మహేష్‌కుమార్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశోధనా శక్తిని వెలికితీసేందుకు ఈ నెల 4న పి.గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వాల్ పోస్టర్‌ను బుధవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్నమైన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చునన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. భౌతిక, రసాయన, గణిత, ఖగోళ పర్యావరణ, జీవశాస్త్ర, కంప్యూటర్ విద్య నిర్వహణ వంటి ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, సీఎంవో బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

గోదావరిలో మత్స్యకారుడు గల్లంతు

గాలింపు చర్యలు చేపట్టిన స్థానికులు

వార్త..7లో

వినోదంలో...విషాదం

నూతన సంవత్సరం వేళ
ఎన్టీఆర్ బీచ్‌లో బాధాకరమైన ఘటనలు
సముద్రంలోకి స్నానానికి దిగిన విద్యార్థుల మృతి
రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు
ఇంటర్ విద్యార్థుల మరణం, మరొకరు గల్లంతు

సర్పవరం జంక్షన్ (కాకినాడ), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పర్యాటక విహార కేంద్రంగా ప్రసిద్ధి చెందిన కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతూనే... మరోవైపు ఆహ్లాదం మాటున ప్రమాదం పొంచి ఉన్న కడలి మృత్యు కెరటాలకు యువకులు బలవుతున్నారు. కొత్త సంవత్సరం వేళ స్నేహితులతో కలసి ఆనందోత్సాహాలతో బీచ్‌కు వచ్చిన యువకులు సముద్ర స్నానానికి దిగి కెరటాల ఉధృతికి గల్లంతైన 2 వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందగా, మరొక యువకుడు గల్లంతైన సంఘటన ఎన్టీఆర్ ఓల్డ్ బీచ్‌లో బుధవారం సాయంత్రం జరిగాయి. వివరాల్లో కెళితే కొత్తపల్లి మండలం కోనపాపపేట శివారు మల్లివారితోటకు చెందిన గుత్తుర్తి సతీష్‌కుమార్ (17) కాకినాడ ఆదిత్య జూనియర్ కాలేజీలో హాస్టల్లో ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. కొత్త సంవత్సరం కావడంతో కాలేజీ నుంచి విహార యాత్ర (ఔటింగ్)కి వెళ్లేందుకు కాలేజీ అనుమతి ఇచ్చింది. దాంతో విద్యార్థులతో కలసి బుధవారం కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌కు వచ్చారు. అక్కడ కాసేపు ఆనందంగా గడిపిన తర్వాత ఓల్డ్ ఎన్టీఆర్ బీచ్‌లో సముద్ర స్నానాలు చేసేందుకు దిగారు. సముద్ర కెరటాల ఉధృతికి సతీష్‌కుమార్ గల్లంతయ్యాడు. అనంతరం మృతదేహం


ఎన్టీఆర్ బీచ్‌లో మృతిచెందిన పీఆర్ కాలేజ్ విద్యార్థి నాగసాయి

ఒడ్డుకు కొట్టుకు వచ్చింది.

మరో సంఘటనలో...కాకినాడ రామకృష్ణారావుపేట ఎర్రరోడ్డుకు చెందిన వడిసెల గౌరీ లక్ష్మీ నాగసాయి (16), బొర్ర శ్రీనుబాబు మరో ముగ్గురు మొత్తం ఐదుగురు స్నేహితులతో కలసి సూర్యారావుపేట బీచ్‌కు వచ్చారు. అక్కడ కాసేపు ఆనందంగా గడిపిన తర్వాత సముద్రంలో స్నానానికి దిగారు. లక్ష్మీనాగసాయి, బొర్రా శ్రీనుబాబులు కెరటాల్లో పడగా లక్ష్మీనాగసాయి మృతిచెందాడు. మృతుడు కాకినాడ పీఆర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శ్రీనుబాబు సముద్రంలో గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని స్నేహితులు వారి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించగా తిమ్మాపురం ఎస్ఐ ఎంవీవీ రవీంద్ర బాబు సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకుని రెండు మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. గల్లంతైన యువకుడి కోసం మత్స్యకారులతో గాలింపు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు మృతిచెందగా, ఒకరు గల్లంతయ్యారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. తమ కుమారుడు ఔటింగ్‌కి వెళ్లినట్లు కాలేజీ సిబ్బంది ఉదయం ఫోన్ చేసి చెప్పారని, తర్వాత సాయంత్రం 4.30 గంటలకు చనిపోయినట్లు సమాచారం చెప్పారని సతీష్‌కుమార్ తండ్రి లక్ష్మీనారాయణ కన్నీరుమున్నీరుగా విలపించాడు. తన సమ్మతి తీసుకోకుండానే ఔటింగ్‌కు పంపించారని ఆరోపించారు. తమకు సమాచారం ఇవ్వకుండా కుమారుడు మృతదేహాన్ని మార్చురీకి తరలించినందుకు వ్యతిరేకంగా కాలేజీ వద్ద కుటుంబ సభ్యులతో ధర్నా నిర్వహించారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు.


మరణించిన సతీష్‌కుమార్ (ఫైల్)


గల్లంతు అయిన శ్రీనుబాబు (ఫైల్)

వేటకు వెళ్లి మత్స్యకారుడి గల్లంతు

పి.గన్నవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వేటకు వెళ్లి గోదావరిలో మత్స్యకారుడు గల్లంతైన విషాదఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం వై.కొత్తపల్లి లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వై.కొత్తపల్లికి చెందిన శేరు వీరకనక రాజు(40) అదే గ్రామానికి చెందిన మరో 15మందితో కలిసి కె.ఏనుగుపల్లి గోదావరిలోకి కొయ్యింగల పైలు వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో గోదావరిలో వల మోడుకు చిక్కిపడడంతో తీసే క్రమంలో ప్రమాదవశాత్తు వీరకనకరాజు నీటిలో గల్లంతయ్యాడు. దీంతో తోటి మత్స్యకారులు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. వీరకనకరాజు ఆచూకీ కోసం మత్స్యకారులు వలలు సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అతడికి భార్య వెంకటరమణ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భర్త గోదావరిలో గల్లంతు కావడంతో భార్యతో పాటు కుమారులు గోదావరి ఒడ్డున రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ప్రమాద సమాచారాన్ని స్థానికులు, కుటుంబ సభ్యులు రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియజేశారు.


కె.ఏనుగుపల్లిలో రోదిస్తున్న వీరకనకరాజు భార్య, కుమారులు


వీరకనకరాజు (ఫైల్)

భర్త పెట్టే హింసలు భరించలేక..

నూతన సంవత్సరం రోజున
వివాహిత ఆత్మహత్య

గోకవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం రోజున వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై బుధవారం గోకవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం.. పోలీస్ స్టేషన్ వెనుక వీధికి చెందిన షేక్ మీరా సాహెబ్, గండేపల్లి అనూష(24) సుమారు 8ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు సంతానం. గత కొద్దిరోజులుగా అనుమానంతో మీరాసాహెబ్ అనూషను వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో భర్త పెట్టే హింసలు భరించలేక అనూష బుధవారం ఇంట్లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తండ్రి వీరబాబు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు, మీరా సాహెబ్ పరారీలో ఉన్నట్టు ఎస్ఐ చెప్పారు.


అనూష (ఫైల్)

హత్యా లేక ఆత్మహత్యా?

జార్జిపేటలో వ్యక్తి అనుమానాస్పద మృతి

తాళ్లరేవు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జిపేట గ్రామంలో కుడిపూడి మల్లికార్జునరావు (45) ఇంటి పిల్లరు ఊసలకు ఉరివేసుకుని మరణించడం ఆ ప్రాంతంలో సంచలనమైంది. వ్యాపార, ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో ఇది హత్యా లేక ఆత్మహత్యా అని స్థానికులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కోరింగ పోలీసుల వివరాల ప్రకారం.. జార్జీపేటలో కాకర్లపల్లి శ్రీనివాసరావు, నీలపల్లి గ్రామానికి చెందిన కుడిపూడి మల్లికార్జునరావు వాయిదా సామన్లు, సీట్లు ఫైనాన్స్ వ్యాపారం గత కొన్నేళ్లుగా ఉమ్మడిగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మల్లికార్జునరావుకు శ్రీనివాసరావు కొంతడబ్బు బకాయిపడ్డాడు. బకాయి డబ్బులు అడుగుతుంటే సరిగ్గా సమాధానం చెప్పకుండా దాటవేస్తూ తప్పించుకుంటూ తిరగడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో మంగళవారం రాత్రి మల్లికార్జునరావు శ్రీనివాసరావు దాబా ఇళ్లపిల్లరు ఊసలకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కోరింగ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడు. మల్లికార్జునరావు మంగళవారం సాయంత్రం 6 గంటలకు కూరగాయలు తీసుకొచ్చి ఇచ్చేసి ఇంటి బయటకు వెళ్లాడని, ఎంతకీ రాకపోవడంతో రాత్రి 8గంటలకు ఫోన్‌చేయగా వచ్చేందుకు ఆలస్యం అవుతుందని అన్నాడని అతడి భార్య నాగదుర్గ చెప్పింది. నా భర్తను హత్య చేశారని ఆరోపించింది. కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఉరి వేసుకున్న మల్లికార్జునరావు

ఇద్దరిని తీవ్రంగా గాయపర్చి... మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించి..

రాత్రి పూట బీభత్సం చేసిన ఏడుగురు
కేసు నమోదు చేసిన పోలీసులు

సీతానగరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రాజంపేటలో దాడికి పాల్పడి ఇద్దరిని తీవ్రంగా గాయపర్చడమే కాకుండా మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్టు సీతానగరం ఎస్ఐ డి.రామ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాజంపేట బీసీ కాలనీలో డిసెంబర్ 31 రాత్రి ద్విచక్రవాహనంపై గుడ దుర్గాప్రసాద్ మరో వ్యక్తితో కలిసి వచ్చి నూతన సంవత్సర ముగ్గులు పెడుతున్న మహిళల వద్దకు వచ్చి బండి ఎక్సలేటర్ శబ్దం చేస్తూ మహిళలను కామెంట్ చేశాడు. అక్కడ ఉన్న దాసరి రాము అతడి బావమరిది మహిళలతో ఇలా ప్రవర్తించడం తప్పని వారించడంతో ఆగ్రహానికి గురైన గాడ దుర్గాప్రసాద్ ఫోన్ చేసి తన మిత్రులను పిలిచాడు. వారు వచ్చి చంపేస్తామని బెదిరిస్తూ రాళ్లు, కర్రలతో దాడి చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి వారిపై చేతులు వేసి తాకకూడని చోట తాకి ఇబ్బంది కలిగిస్తూ బీభత్సం చేశారు. వారు చేసినదాడిలో దాసరి రాముతో పాటు అతడి బావమరిది అప్పలరాజు తీవ్రంగా గాయపడగా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి వచ్చిన సమాచారం మేరకు దాడికి పాల్పడిన గాడ దుర్గాప్రసాద్‌తో పాటు గాడ వెంకటేష్, సిద్ధు, హర్ష, జయసూర్య, వినయ్, మనోజ్, మరికొంతమందిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

ముక్క ఊడేలా భార్య బుగ్గను కొరికి...

పైశాచికత్వం ప్రదర్శించిన భర్త

గొల్లప్రోలు రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ముక్క ఊడేలా భార్య బుగ్గను కొరికి భర్త పైశాచికత్వం ప్రదర్శించిన సంఘటన కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జరిగింది. గ్రామానికి చెందిన దాసం నాగబాబు, శేషారత్నంకు వివాహమై నాలుగేళ్లు అయింది. వారికి పిల్లలు లేరు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం జరుగుతోంది. ఈ విషయంపై నాగబాబు తన భార్యను మానసికంగా, శారీరకంగా హింసిస్తూ ఉండేవాడు. అంతేకాకుండా వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయంపై మంగళవారం రాత్రి భార్యభర్తల మధ్య మరోమారు వాగ్వివాదం జరిగింది. దీంతో నాగబాబు తన భార్య శేషారత్నం మెడను కొరికి చంపాలని ప్రయత్నించాడు. సాధ్యం కాకపోవడంతో బుగ్గను మాంసం ముద్ద వచ్చేలా కొరికి దానిని ఊసివేశాడు. విషయం తెలుసుకున్న నాగమణి సోదరులు వచ్చి ఆమెను పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్స చేశారు. నాగమణి ఫిర్యాదుపై గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిల్ల కాలువలోకి సిమెంట్ లారీ బోల్తా

తప్పిన ప్రమాదం

తుని రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట సమీపంలో సిమెంట్ లారీ బోల్తా పడింది. విజయవాడ నుంచి ఒడిశాకు సిమెంట్ లోడుతో బయలుదేరిన ఓ లారీ తేటగుంటకు చేరుకునేసరికి రోడ్డుపక్కనే నిలిపివేసి ఉన్న ఒక వాహనం ఒకసారిగా రోడ్డుపైకి రావడంతో వెనకనుంచి వస్తున్న సిమెంట్ లారీ అదుపు తప్పి పక్కనే ఉన్న పిల్ల కాలువలో బోల్తా పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు తెలిపారు. తేటగుంట సెంటర్లో హోటల్ నిర్వాహకులు నిర్లక్ష్య ధోరణి కారణంగా వాహనదారులు అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి కట్టడికి పోలీసులు చొరవ తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.


తేటగుంట వద్ద అదుపు తప్పి బోల్తా పడిన సిమ్మెంటు లారీ

ఆలయాలకు 'నూతన' శోభ

సత్యదేవునికి ప్రముఖుల పూజలు


దర్శనానంతరం ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు దంపతులు


అన్నవరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాకి నాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు దంపతులు స్వామిని దర్శించుకున్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు స్వామివారి వ్రతమాచరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ దంపతులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. మరోపక్క పలు ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి భక్తులు విచ్చేశారు. ప్రత్యేక దర్శనానికి 2 గంటలు, ఉచిత దర్శనానికి 3 గంటల సమయం భక్తులు వేచి ఉన్నారు. సుమారు 40 వేలమంది స్వామిని దర్శించుకున్నారు.


ఆలయంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

రూ.5.87లక్షల ఆదాయం

ఆత్రేయపురం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నూతన సంవత్సర వేళ భక్తజనంతో కిటకిటలాడింది. బుధవారం వేకువజామునే స్వామివారికి గోదావరి జలాలతో అభిషేకం, తిరుప్పావై సేవా కాలం నిర్వహించి భక్తులకు దర్శనాలకు అనుమతించారు. నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ ఫలపుష్పాలతో అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివార్ల ఫోటోలను ఏర్పాటు చేసిన ఫోటోషూట్ వద్ద భక్తుల సందడి కనిపించింది. అశేష భక్తజనం స్వామివారిని దర్శంచుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఏడువారాల నోము ఆచరించిన భక్తులు స్వామివారికి అష్టోత్తర పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ సేవల ద్వారా రూ.5,87,238 ఆదాయం లభించినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.





వాడపల్లి వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తజనం, ఫలపుష్పాలతో అలంకరణ దృశ్యాలు


పాదగయలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

పాదగయకు భక్తుల తాకిడి

పిఠాపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో పాదగయ క్షేత్రానికి బుధవారం భక్తుల తాకిడి అధికంగా ఉంది. పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహుతికాఅమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. దర్శనాలకు భక్తులు బారులు తీరారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేశంలోని పంచమాధవ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న కుంతీమాధవస్వామి దేవస్థానంలో భక్తులు పూజలు చేశారు.

సిద్ధి వినాయకుని ఆదాయం రూ.4.49 లక్షలు

అయినవిల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీసిద్ధివినాయకుడికి బుధవారం రూ.4,49,861 ఆదాయం వచ్చింది. అన్నప్రసాద విరాళం రూ.1,76,111. విరాళం 11,647తో మొత్తం ఆదాయం రూ.4,49,861 వచ్చినట్టు సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలలో మార్పులు

సామర్లకోట, జనవరి 1 (ఆంధ్ర జ్యోతి): విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయాలను మార్పులు చేస్తూ రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం సామర్లకోట రైల్వే స్టేషన్ ఉన్నతాధికారులకు అందిన సమాచారాన్ని ఆంధ్రజ్యోతి బుధవారం రాత్రి సేకరించింది. బుధవారం నుంచే అమలులోకి తెచ్చిన ఈ సమయాలు ఇలా ఉన్నాయి. రోజూ ఉదయం 6.15 గంటలకు విజయవాడ నుంచి విశాఖకు బయలుదేరే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బుధవారం నుంచి ఉదయం 6.00 గంటలకే బయలుదేరుతుంది. అంటే 15 నిముషాల ముందు బయలుదేరుతుంది. సామర్లకోటకు నిత్యం విజయవాడ నుంచి విశాఖకు అధికసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నందున మారిన సమయాలను ప్రయాణికులు గుర్తించుకోవాలనితెలి పారు.

కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

కుంభమేళాకు ప్రయాణించే రైలు ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ, సామర్లకోటల మీదుగా పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే పీఆర్వో కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు అందాయి. 07107 నంబరు గల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతి నుంచి బెనారస్‌కు ప్రత్యేక రైలు జనవరి 18, ఫిబ్రవరి 8,15,23 తేదీల్లో శనివారం రాత్రి 8.55 గంటలకు తిరుపతిలో బయలుదేరుతుంది. బెనారస్‌కు సోమవారం మధ్యాహ్నానికి అంటే 3.45 గంటలకు చేరుతుంది.

07108 నంబరు గల బెనారస్-తిరుపతి మధ్య తిరుగు ప్రయాణంలో జనవరి 20, ఫిబ్రవరి 10,17,24 తేదీల్లో బెనారస్‌లో మంగళవారం సాయంత్రం 5.30గంటలకు బయలుదేరుతుంది.

ఈ రైళ్లకు రాష్ట్రంలో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెం దుర్తి, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగుడలలో హాల్ట్ ఉంది.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయిన ఆటోలు

తప్పిన ప్రమాదం
ఐదుగురికి స్వల్పగాయాలు

శంఖవరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా శంఖవరం మండలంలోని గిరిజన గ్రామం శృంగధారలో బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి పెదమల్లాపురం సమీపంలో శృంగధార వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆటోలు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయాయి. ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గాయపడినవారిని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై అన్నవరం పోలీస్ స్టేషనులో ఏ కేసు నమోదు కాలేదు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పిఠాపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని రాజారామ్మోహనరాయ్ పార్కులో గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. కొంత కాలంగా అక్కడే ఉంటున్న అతడు మంగళవారం సాయంత్రం మరణించగా స్థానికులు పోలీసులు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. బుధవారం సాయంత్రం మృతదేహం అక్కడే ఉండడంతో పార్కుకు వచ్చిన వారు ఇబ్బందులు పడ్డారు. కుటుంబ సభ్యుల సమాచారం తెలియకపోవడంతో ఎట్టకేలకు మున్సిపల్ సిబ్బంది వచ్చి మృతదేహాన్ని అంతిమ సంస్కారాలకు తరలించారు.


పార్కులో మరణించిన వ్యక్తి


నన్నయ విశ్వవిద్యాలయం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ శ్రీనివాసరావు


'నన్నయ' అభివృద్ధికి సహకరించాలి

వీసీ శ్రీనివాసరావు

దివాన్‌చెరువు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ తమ పనిని త్రికరణశుద్ధిగా నిర్వహిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయం 2025 క్యాలెండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణాలు, అనుబంధ కళాశాలల సిబ్బంది, విద్యార్థులంతా నూతన లక్ష్యాలను ఎంచుకుని సాకారం చేసేందుకు కృషి చేయాలన్నారు. కొత్త సంవత్సరంలో విద్య, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను వీసీ సందర్శించి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో దేవగుప్తం సొసైటీ సీఈవో మృతి

అల్లవరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తాడికోన ఆక్వా చెరువుల వద్ద మంగళవారం రాత్రి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌తో దేవగుప్తం సహకార సొసైటీ సీఈవో కొల్లా దుర్గాప్రసాద్‌స్వామినాయుడు(40)మృతిచెందారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నాయుడు మృతదేహాన్ని కనుగొని అమలాపురంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అతను అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. స్వామినాయుడుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. స్వామినాయుడు మృతికి సంతాపంగా మండలంలోని 8 సహకార సంఘ కార్యాలయాలు మూసివేసి సంతాపం ప్రకటించారు. దేవగుప్తం సహకార సొసైటీ అధ్యక్షుడు జిన్నూరి రామారావు, డీసీసీబీ అల్లవరం బ్రాంచి బీఎం ప్రియదర్శిని, సీఈవో కొమ్మూరి సత్తిబాబు స్వామినాయుడు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. రొయ్యల చెరువు వద్ద విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా కొల్లా దుర్గాప్రసాద్ స్వామినాయుడు మృతి చెందాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జి.హరీష్‌కుమార్ తెలిపారు.


స్వామినాయుడు (ఫైల్)

దుప్పట్లు, చీరలు పంపిణీ

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలోని కల్వరి వర్షిప్ చర్చిలో బుధవారం నగర పంచాయతీ పల్లిపాలెంకి చెందిన స్వచ్ఛంద సేవకురాలు జనవరి సంధ్యారాణి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వారిమధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. సంధ్యారాణిని కల్వరి చర్చిపాస్టర్ అభినందించారు.

పోస్టల్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురం టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎఐపిఎవోఈ పోస్టల్ యూనియన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమలాపురం డివిజన్ పోస్టల్ ఎస్పీ ఆర్.వినీల్‌కుమార్ బుధవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. పోస్టల్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల కేకును కట్ చేశారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు






అమలాపురం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, పి.గన్నవరం: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం, మలికిపురం: ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం, ఐ.పోలవరం: ఎమ్మెల్యే బుచ్చిబాబును సన్మానిస్తున్న దృశ్యం

అమలాపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారుల వద్దకు వివిధ పార్టీల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఇంటికి నియోజకవర్గం నుంచి భారీసంఖ్యలో టీడీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే ఆనందరావుకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, పట్టణ, రూరల్ సీఐలు పి.వీరబాబు, ప్రశాంత్‌కుమార్, ఎస్ఐలు వై.శేఖర్‌బాబు, జి.హరీష్, కిశోర్‌బాబు, టీడీపీ మండలశాఖల అధ్యక్షులు మల్లుల పోలయ్య, అరిగెల నానాజీ, దెందుకూరి సత్తిబాబురాజు, పట్టణ శాఖ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు నియోజకవర్గ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న అధికారులు ఎమ్మెల్యే ఆనందరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, పోలమూరి ధర్మపాల్, పెద్దిరెడ్డి రాము, జనసేనకు చెందిన నేతలు నల్లా శ్రీధర్, యేడిద శ్రీను, కల్వకొలను తాతాజీ, లింగోలు పండు, చిక్కం భీముడు, దంగేటి చిట్టిబాబు, పలచోళ్ల పద్మనాభంతో పాటు ఆ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు, బీజేపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ మతాలకు చెందినవారు సర్వమత ప్రార్థనలు చేశారు.

టీడీపీ నేతల ఇళ్ల వద్ద సందడి

అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఇళ్లకు వెళ్లి పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కేక్‌లు కట్ చేయించి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, టీడీపీ నాయకులు గంధం పల్లంరాజు, ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గ, నల్లా చిట్టిబాబు, నల్లా స్వామి, జంగా అబ్బాయివెంకన్న, రాజులపూడి భీముడు, రవణం మధు, పెయ్యాల దుర్గారావు, బోనం సత్తిబాబు, చింతలపూడి సత్తిబాబు, వలవల శివరావుతో పాటు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ఇంటి వద్ద కూడా ఆయన్ను పట్టణ ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు కార్యాలయం వద్ద అభిమానుల సమక్షంలో న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథ్, ముంగర ప్రసాద్, కుడుపూడి వెంకటేష్, విత్తనాల మూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా అధికారులు న్యూఇయర్ వేడుకలకు దూరంగా ఉన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాప దినాలు ప్రకటించడంతో అధికారులు వేడుకలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు న్యూఇయర్ వేడుకలను రద్దు చేసుకుని సంతాప దినాలు ప్రకటించారు.

ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కూటమి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కూటమి సభ్యులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తుందన్నారు. వాటిని ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు, తాడి నరసింహారావు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, గొల్లపల్లి గోపి, దాట్ల బాబు, తాడి జానకీరామ్, చిక్కాల అంజిబాబు, కురసాల శివ, యాళ్ల ఉదయ్, బోనం కృష్ణ, గోదశి పుండరీష్, దూడల స్వామినాయుడు, గుద్దటి జమ్మి, మాదాల శ్రీధర్, మద్దింశెట్టి పురుషోత్తం అత్తిలి బాబూరావు, ఒగూరి భాగ్యశ్రీ, బద్రి రమ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.

ఆనందోత్సవాలతో వేడుకలు

అంబాజీపేట, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ అధికారులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మిలకు పలువురు నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో జీవీ సరోవర్, తహశీల్దారు జె.వెంకటేశ్వరికి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ బొంతు పెదబాబు, ఇరిగేషన్ శాఖడైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు గణపతి వీరరాఘవులు, దాసరి సత్యనారాయణ, కొర్లపాటి గోపి, షైపాల తాతాజీలను పలువురు కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, ఏపీవో అడపా కృష్ణ, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

న్యూఇయర్ సందడి

కాట్రేనికోన, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో ప్రజలు బుధవారం న్యూఇయర్ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ముఖ్య ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు క్యూకట్టారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజును అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కలిసిశుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాణసంచా కాల్చి సంబరాలు

మామిడికుదురు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను ప్రజలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం రాత్రి 12గంటల సమయంలో గ్రామాల్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియచేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

పి.గన్నవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం జనసేన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిన్ని నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కాగా ఎమ్మెల్యే పిలుపు మేరకు వినూత్నంగా నాయకులు, అధికారులు నోట్‌పుస్తకాలు, పెన్నులు అందించారు. పుస్తకాలను నిరుపేద విద్యార్థులకు అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజులపాలెం ఎంపీటీసీ నేలపూడి దామోదరం రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మికి పలువురు నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎంపీడీవో కేవీ ప్రసాద్, సీఐ పి.వీరబాబు, ఎస్ఐ బి.శివకృష్ణ, సర్పంచ్‌లు బొండాడ నాగమణి, పత్తిపాటి ఉమామహేశ్వరి, వైస్ ఎంపీపీ చెల్లుబోయిన గంగాదేవి, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరావు, చొల్లంగి సత్తిబాబు, సంసాని పెద్దిరాజు, వాసం శెట్టి కుమార్, తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, మొల్లేటి శ్రీను, ఆరుమిల్లి లాల్‌బాబు, కె.సత్యనారాయణరాజు, ఆరుమిల్లి సాయిబాబు, శేరు శ్రీనుబాబు, యల్లమిల్లి చిట్టిబాబు, కుంపట్ల నాయుడు, పేరిచర్ల నాగరాజు పాల్గొన్నారు.

కేక్‌లు కట్‌చేసి వేడుకలు

మలికిపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆకాంక్షించారు. ఈసందర్భంగా విశ్వేశ్వరాయపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై అభిమానులు తెచ్చిన కేక్‌లను కట్ చేశారు. నియోజకవర్గ జనసేన నాయకులు ఎమ్మెల్యేను గజమాలలు, పూల కిరీటాలతో ముంచెత్తారు. టీడీపీ నాయకులు ఎమ్మెల్యేచే ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి మెమెంటో అందజేశారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద పండుగ వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎన్డీయే కూటమి నాయకులు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, గెద్దం మహాలక్ష్మిప్రసాద్, మల్లిపూడి సత్తిబాబు, గుబ్బల ఫణి, దేశినీడి తాతాజీ, టీడీపీ నాయకులు, సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, బండెల పద్మ, బీజేపీ నాయకుడు మాలే శ్రీనివాసనగేష్‌తో పాటు వివిధ వర్గాల నాయకులు పాల్గొన్నారు. కత్తిమండలో మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఇంటి వద్ద న్యూఇయర్ వేడుకలు జరిగాయి. పలు వర్గాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల కాశి, సుంకర బాబ్జి, చింతా రాజబాబు, కొల్లాబత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు. మలికిపురంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పలువురు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రమణి, గుబ్బల మనోహర్, యెనుముల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు ఇంటి వద్ద, మలికిపురం ఎంపీపీ సత్యవాణి ఇంటి వద్ద, మోరిపోడులో టీడీపీ సఖినేటిపల్లి మండల అధ్యక్షుడు ముప్పర్తి నాని ఇంటి వద్ద వేడుకల సందర్భంగా కేక్‌లను కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో అభిమానులు అధిక సంఖ్యలో వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాప్రతినిధుల ఇళ్లు కళకళ

రాజోలు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలో ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు రాజోలు ఎంపీపీ కేతా శ్రీను-వెంకటలక్ష్మి దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొన్నమండలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ స్వగృహం వద్ద, తాటిపాకలో ఎంపీపీ కేతా శ్రీను స్వగృహం వద్ద, చింతలపల్లిలో డిప్యూటీ మాజీ స్పీకర్ అల్లూరి వెంకటసూర్యనారాయణరాజు స్వగృహం వద్ద, రాజోలులో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో వచ్చి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ విజయాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యానాంలో వేడుకలు

మల్లాడికి గజమాలలతో సత్కారం

యానాం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): యానాంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత యానాం పురవీధుల్లో వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మి దంపతులకు యానాం గురుదత్త బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పండిత ఆశీర్వాదం అందించారు. అనంతరం మల్లాడి అభిమానసంఘం, అగ్నికులక్షత్రియ సంక్షేమ సేవా సంఘం, వివిధ సంఘాలు, గ్రామాల ప్రతినిధులు భారీ గజమాలలతో మల్లాడిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌లను కట్‌చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మల్లాడి స్వగృహం అభిమానులతో కిక్కిరిసిపోయింది. యానాం పరిసర ప్రాంతాలకు చెందిన అభిమానులు, పలువురు అధికారులు, నాయకులు, యానాం ప్రజలు మల్లాడికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గొల్లపల్లి అభిమానులతో పాటు పలువురు అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

ఉప్పలగుప్తం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానంగా ఉద్యోగులు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ముఖ్య నాయకుల ఇళ్లకు కార్యకర్తలు తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీని అధిక సంఖ్యలో కూటమి కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు శుభాకాంక్షలు చెప్పేందుకు తరలి వెళ్లారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పలువురు అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్సీ ఇంట వేడుకలు

అల్లవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, సర్పంచ్‌లు కడలి గంగాచలం, రాకాపు విజయలక్ష్మి, బర్రె సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.





అమలాపురం: రమణబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం, యానాం: కేక్ కట్ చేస్తున్న మల్లాడి, రాజోలు: ఎమ్మెల్యే దేవకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ కేతా శ్రీను

గురుకుల బాలికలకు పరుపులు అందజేత

రాజోలు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల శివకోడు పాఠశాలలో 200మంది విద్యార్థినులకు దాతలు సమకూర్చిన రూ.4లక్షల విలువైన 200పరుపులు, దుప్పట్లు, దిండ్లను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ బుధవారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ టి.లలితకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ 200మంది బాలికలకు పరుపులు, దుప్పట్లు, దిండ్లు సమకూర్చిన సోమిశెట్టి ల్యాండ్ మార్క్ అధినేత సోమిశెట్టి ఆంజనేయులును తాటిపాక చాంబర్ ఆఫ్ కామర్స్, రాజోలు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులను ఆయన అభినందించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, బోనం రాజు, సోమిశెట్టి ఆంజనేయులు, సూరిశెట్టి శ్రీనివాస్, పినిశెట్టి బుజ్జి, కసుకుర్తి త్రినాథస్వామి, ఎంఈవో ఎస్.మనోహరం, కాట్నరాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తపింజరి హల్‌చల్

అంతర్వేది, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి గ్రామ పంచాయతీ ఎదురుగా రక్తపింజరను స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మ పట్టుకున్నారు. కొన్నిరోజులుగా పంచాయతీ పరిసర ప్రాంతాల్లో పాములు బుసలు కొడుతూ తిరుగుతుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. బుధవారం కొండచిలువ మాదిరిగా ఉందని గుర్తించిన స్థానికులు స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం ఇవ్వడంతో అతను ఎంతో చాకచక్యంగా రక్తపింజరగా గుర్తించి పట్టుకుని డబ్బాలో బంధించారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గణేష్‌వర్మకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

'క్షత్రియ' డైరెక్టర్ దెందుకూరి జన్మదిన వేడుక

అల్లవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అల్లవరం టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ రాష్ట్ర నేతలు మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు భారీ గజమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రాంబాబు, కల్వకొలను తాతాజీ, ఆర్డీఎస్ ప్రసాద్, యేడిద శ్రీను, ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్, అల్లూరి సోమరాజు, పోలిశెట్టి బాబులు, చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అల్లూరి వెంకటలక్ష్మీనరసింహరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఇసుక అక్రమ ర్యాంపులు నిర్వహించకూడదు

పి.గన్నవరం, జనవరి1(ఆంధ్రజ్యోతి): లంకలగన్నవరంలో ఇసుక అక్రమ ర్యాంపులు నిర్వహించకూడదని పలువురు కూటమి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తప్పుకోవాలని చెప్పడంతో నిరసనకారులు అక్కడ నుంచి స్థానిక పంచాయతీ వద్దకు చేరుకుని ఇసుక అక్రమ ర్యాంపులు నిర్వహించకూడదని లిఖితపూర్వకంగా సర్పంచ్ పసలపూడి రామ కృష్ణకు వినతిపత్రం అందించారు. సర్పంచ్ పసలపూడి రామకృష్ణ, గనిశెట్టి ఈశ్వరావు, పల్లి శ్రీను, యన్నాబత్తుల సతీష్, కొండపల్లి అబ్బు, లంకే చిరంజీవి, కామాడి రామకృష్ణ, గూటం సునీల్ వర్మ, యన్నాబత్తుల హరీష్, వేమన గంగాధర్, చిట్టాల రమేష్, అల్లాడి బాబి పాల్గొన్నారు.

నరసింహుడిని దర్శించుకున్న స్వామీజీ

అంతర్వేది, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి నోయిడాకు చెందిన చిన్మయి మిషన్ పీఠాధిపతి చింద్రూపానందస్వామీజీ బుధవారం వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. 40మంది ఆశ్రమ విద్యార్థులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామివారి ఆలయంలో భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో నల్లా చారిటబుల్ ట్రస్టు అధినేత నల్లా సత్యకిరణ్‌ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఈఆర్‌సీ సభ్యుడిగా జమీలు



అంబాజీపేట, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యుడిగా మాచవరం పరిధిలోని పోతాయిలంకకు చెందిన రైతు సంఘ నాయకుడు ముత్యాల శ్రీరామ నాగేంద్రప్రసాద్(జమీలు)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు అందించింది. ఈపదవిలో ప్రసాద్ మూడేళ్లు కొనసాగుతారు. జమీలు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషిచేస్తానన్నారు.

నాలుగు లైన్ల రోడ్డు ఏర్పాటుతో కోనసీమ అభివృద్ధి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కత్తిపూడి నుంచి ఒంగోలు నేషనల్ హైవే రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా డీపీఆర్‌ని ఆదేశించడం పట్ల ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ మాజీ చైర్మన్ గొలకోటి దొరబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈరోడ్డు ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలో 60కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనివల్ల పారిశ్రామికంగా ఈప్రాంతం అభివృద్ధి సాధిస్తుందన్నారు. యానాం-ఎదుర్లంక మధ్య గోదావరి నదీపాయపైనా మరో వారధి, మురమళ్ల గోదావరిపై మరో వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. ఈరోడ్డు రావడానికి కారణమైన సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎంపీ గంటి హరీష్‌మాధుర్‌కు దొరబాబుకృతజ్ఞతలుతెలిపారు.

ఘనంగా భీమాకోరేగావ్ విజయోత్సవం

అమలాపురంటౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): భీమాకోరేగావ్ యుద్ధం బహుజన పోరాటాలకు స్ఫూర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బుద్ధిస్ట్ సొసైటీఆఫ్ ఇండియా జాతీయ నాయకుడు ఎస్ఆర్ భూపతి పేర్కొన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని బీవీ రమణయ్య ప్రాంగణంలో బీఎస్ఐ జిల్లా శాఖ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ అధ్యక్షతన బుధవారం 207వ భీమాకోరేగావ్ విజయోత్సవం నిర్వహించారు. భీమాకోరేగావ్ స్థూపం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు భూపతి, మట్టా వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంగండ ఆశీర్వాదం, ఐఎన్ మల్లేశ్వరరావు, పెనుమాల చిట్టిబాబు, చీకురుమిల్లి చిరంజీవి, బుడితి బాబూరాజేంద్రప్రసాద్, సకిలే పృథ్వీరాజ్, మాగాపు ఈశ్వరరావు, గిడ్ల వీరప్రసాద్, పెట్టా శ్రీను, తరపట్ల వెంకటేశ్వరరావు, నల్లా సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

రిటైర్డు ఏఎస్ఐకు సన్మానం

ఉప్పలగుప్తం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగవిరమణ చేసిన ఏఎస్ఐ యల్లమిల్లి సత్యనారాయణను గొల్లవిల్లి నిమ్మకాయల చినరాజప్ప కల్యాణ మండపంలో పోలీసుల ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం జరిగింది. ఎస్ఐ చలమల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్, టౌన్ సీఐ వీరబాబు, ఎస్ఐలు రామకృష్ణ, నూకల నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, కూటమి నాయకులు మద్దింశెట్టి సీతారామస్వామి, రవణం మధు, ఆకుల సూర్యనారాయణమూర్తి, ఆకేటి పెద్ద పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమలాపురం టౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అమలాపురం రెండో అదనపు జిల్లా జడ్జి వి.నరేష్‌ను ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, న్యాయవాదులు కుడుపూడి త్రినాథరావు, యార్లగడ్డ రవీంద్ర తదితరులు కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు స్వామివారి కల్యాణోత్సవాలపై సమీక్ష

అంతర్వేది, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మాఘమాసంలో ఫిబ్రవరి 4 నుంచి 13 వరకు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలకు సంబంధించి సమీక్షా సమావేశం అమలాపురం ఆర్డీవో కె.మాధవి అధ్యక్షతన గురువారం జరగనున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.

5నుంచి యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

అయినవిల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల5, 6, 7, 8 తేదీల్లో కాకినాడ పీఆర్జీసీ కళాశాలలో స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్టు మండలశాఖ అధ్యక్షుడు టీబీ ఈశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యమ పతాకాన్ని సీనియర్ నాయకుడు గరగ గంగాద్రి ఆవిష్కరించారు. స్వర్ణోత్సవ మహాసభలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లు హాజరవుతారన్నారు. ప్రధానకార్యదర్శి బి.సందీప్, బి.శ్రీనివాసరావు, పీఎస్ నాగేంద్రరావు, గౌరవాధ్యక్షుడు జి.సాయిశ్రీనివాస్, ఎం.రామకృష్ణ, కె.నాగేశ్వరరావు, ఎ.సూర్యనారాయణ, కేఎస్‌డీవీ రమణ, చంద్రశేఖర్, జి.బంగార్రాజు, జె.అచ్యుతరావు, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత హోమియో వైద్యునికి ఘనసన్మానం



మామిడికుదురు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఈదరాడ గ్రామానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు చిక్కం సత్య సంజీవ్‌ను స్థానికులు బుధవారం ఘనంగా సన్మానించారు. సంజీవ్ ఇటీవల హోమియో వైద్యంలో అందిస్తున్న సేవలకుగాను టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ఐకాన్ ఆఫ్ హెల్త్‌కేర్ 2024 అవార్డును సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్.వెంకటరమణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని ఈదరాడలో హోమియో వైద్యుడిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి, యర్రంశెట్టి తాతబుజ్జి, అడపా వెంకరత్నం, సాధనాల సుబ్బారావు, కుసుమ పెరుమాళ్లకుమార్, నల్లి శ్రీను, బొంతు మణిరాజు, యెరుబండి కన్నబాబు, యెరుబండి నాగముత్యం పాల్గొన్నారు.

డ్రోన్‌తో నిరంతర నిఘా

ఉప్పలగుప్తం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): డ్రోన్ వినియోగం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎస్ఐ చలమల రాజేష్ వివరించారు. ఉత్సవాలు, జాతరలు, టూరిస్ట్ స్పాట్లలో డ్రోన్ నిఘాతో అరాచక శక్తులను, దొంగలను సులభంగా కనిపెట్టవచ్చన్నారు. ఇటీవల ఎస్.యానాం బీచ్ వాలీబాల్ పోటీల సందర్భంగా డ్రోన్ కెమెరాలను వినియోగించామన్నారు.

బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా తేజ



అమలాపురం టౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): బీజేపీ అమలాపురం పట్టణశాఖ అధ్యక్షుడిగా అరిగెల తేజవెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ కన్వీనర్ బీఎస్ మూర్తి, పరిశీలనాధికారిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం వ్యవహరించారు. వెంకటేష్‌ను సీనియర్ నాయకులు ఆర్వీ నాయుడు, చిట్టూరి రాజేశ్వరి, మోకా వెంకటసుబ్బారావు, దూరి రాజేష్, కొండేటి ఈశ్వర్‌గౌడ్, జగతా శాంతి, యల్లమిల్లి నాగసుధాకొండలరావు, కొత్తపల్లి వంశీ, ఉపద్రష్ట నాగార్జున, కాశిన ఫణీంద్ర అభినందించారు.

నల్లా చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

మామిడికుదురు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నల్లా చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని అప్పనపల్లి సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి అన్నారు. అప్పనపల్లిలోని ఏసుక్రీస్తు సంఘం వద్ద బుధవారం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్టువ్యవస్థాపకుడు నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పేదలకు చీరలు పంపిణీ చేశారు. బ్రదర్ ఆర్.సైమన్‌విక్టర్, తులా గోపాలకృష్ణ, గెద్దం వెంకటేశ్వరరావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, తులా బ్రహ్మాజీ, కామిశెట్టి సూరిబాబు పాల్గొన్నారు.

ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలుచేయాలి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మోటారు సైకిల్ మెకానిక్‌లకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ముమ్మిడివరంలోని శ్రీసిద్ధివినాయక మోటారుసైకిల్ మెకానిక్ యూనియన్ సమావేశం డిమాండ్ చేసింది. ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయ ఆవరణలో బుధవారం మోటారు మెకానిక్ యూనియన్ సంఘ సమావేశం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. సంఘ అధ్యక్షుడిగా బొక్కా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా టేకి వెంకన్నబాబు అలియాస్ శ్రీను, కార్యదర్శులుగా దంగేటి రాంబాబు, దొంగ వెంకటేశ్వరరావులతో పాటు పలువురితో కార్యవర్గ ఎన్నిక జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. మోటారు మెకానిక్‌లంతా సంఘటితంగా ఉండి సమస్యలపై పోరాటం సాగించాలన్నారు. మండలంలోని 50మంది మోటారుసైకిల్ మెకానిక్‌లకు రూ.2లక్షల ప్రమాదబీమా, ఇన్సూరెన్సు చేయించారు. అమలాపురం బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బొక్కా సుభాష్‌కుమార్, మెకానిక్‌లు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు పోరాటం సాగించాలి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మాదిగలంతా సంఘటితంగా ఉంటూ హక్కుల పరిరక్షణకు అవసరమైతే పోరాటం సాగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ముమ్మిడివరం పోలమ్మచెరువుగట్టున దండోరా పతాకాన్ని లంకరాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఖండవిల్లి ఏలియ అధ్యక్షతన జరిగిన ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. రిజర్వేషన్ వర్గీకరణ సాధించేందుకు మాదిగలంతా మందకృష్ణ మాదిగ మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఖండవల్లి ఏలియ పుట్టినరోజు సందర్భంగా పలువురు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మి రామకృష్ణ, ఆకుమర్తి సాయికృష్ణ, సత్తాల సంపదరావు, చుట్టుగుళ్ల అన్నవరం, అయినవిల్లి రామారావు, చాట్ల వెంకటేశ్వరరావు, లంక శ్రీను, ఎ.రామచంద్రరావు, జి.మురళీకృష్ణ, డి.రామకృష్ణ, బి.చిన్నా, సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రక్తపింజర హల్‌చల్

అంతర్వేది, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సఖినే టిపల్లి పంచాయతీ ఎదురుగా రక్తపింజరను స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మ పట్టుకున్నారు. బుధ వారం కొండచిలువ మాదిరిగా ఉందని గుర్తిం చిన స్థానికులు అతనికి సమాచారం ఇవ్వడం తో దాన్ని పట్టుకుని డబ్బాలో బంధించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

నేడు స్వామివారి కల్యాణోత్సవాలపై సమీక్ష

అంతర్వేది, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అంతర్వేది లో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మా ఘమాసంలో ఫిబ్రవరి 4 నుంచి 13 వరకు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలకు సంబంధించి సమీ క్షా సమావేశం అమలాపురం ఆర్డీవో కె.మాధవి అ ధ్యక్షతన గురువారం జరగనున్నట్టు ఆలయ సహా య కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.


రామచంద్రపురంలో మంత్రి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దేవదాయ శాఖ జిల్లా అధికారి సత్యనారాయణ


కొత్తపేటలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు


మండపేటలోని తన స్వగృహంలో అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు


రాయవరం విజయదుర్గా పీఠంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి గాడ్


కపిలేశ్వరపురం మండలం వల్లూరులో లీలాకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

• ప్రజా ప్రతినిధులకు అధికారులు, కార్యకర్తలు శుభాకాంక్షలు • ఆకట్టుకున్న రంగవల్లులు • కేరింతలతో యువత సందడి • కేక్ కటింగ్‌లతో జోష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురంలో నూతన సం వత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగా యి. మంత్రి సుభాష్‌కు వీఎస్‌ఎం కళాశాలలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల రాకతో సందడి నెలకొంది. మంత్రి సుభాష్‌కు దేవదాయశాఖ జిల్లా అధికారి సత్య నారాయణ, డీపీవో, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, కమిషనర్ అయ్యప్పనాయుడు, ఆర్డీవో దేవరకొండ అఖిల, జడ్పీ మాజీ వైస్ ఛై ర్మన్ గుత్తుల బులిరాజు తదితరులతో పాటు పలువురు పోలీసులు అధికారులు, ప్రజా ప్రతిని ధులు, ప్రజలు బారులు తీరి పుష్పగుచ్ఛాలు, పుస్తకాలు, నిత్యావసర వస్తువులు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు గజమా లలతో మంత్రిని సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులు, ప్రజలతో వీఎస్‌ఎం ప్రాంగణం కిటకిటలాడింది.

స్వర్ణాంధ్రకు నాంది: ప్రజల తీర్పుతో స్వర్ణాం ధ్రప్రదేశ్ సాధనకు నూతన సంవత్సరం నాంది కానుందని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజలకు మంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ కృషితో స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా ముందుకు వెళుతు న్నామని తెలిపారు.

ఆర్డీవో కార్యాలయంలో: రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో నూతన సంవత్సర వే డుకలు జరిగాయి. ఆర్డీవో అఖిలకు పలు మం డలాల తహశీల్దార్‌లు, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమి షనర్ అయ్యప్ప నాయుడుకు మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు.

జనసేన కార్యాలయంలో సందడి: రామ చంద్రపురం నియోజకవర్గ జనసేన కార్యాల యంలో నూతన సంవత్సర వేడుకలు జరి గాయి. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అ భిమానులు, పలువురు అధికారులు శుభాకాం క్షలు తెలిపారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేశారు.

ఎంపీ బోస్ ఇంట వేడుకలు

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలం హసన్‌బాదలో ఎంపీ బోస్, నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యప్రకాష్‌ల నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వైసీపీ ఎంపీపీ లు అంబటి భవానీ, పంపన నాగమణి, మున్సి పల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ పండు గోవిందరాజు, మాజీ ఎంపీపీ పెట్టా శ్రీనివాస్ తదితరులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కె.గంగవరం: నూతన సంవత్సర వేడుకలు ఆయా ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. యువకులు, విద్యార్థులు కేక్ కట్ చేశా రు. గ్రామ, మండలస్థాయి అధికారులు ఎంపీడీ వో ఎస్.శ్రీనివాసరావు, తహశీల్దార్ బండి


మండపేటలో ఎమ్మెల్సీ తోటకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

మృత్యుంజయరావు, ఎస్ఐ ఎస్‌కె జానీబాషాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధు లు, మండల స్థాయి ఉద్యోగులు, గ్రామ కార్య


రామచంద్రపురంలో చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దర్శులు, సచివాలయ సిబ్బంది ఎంపీపీ పంపన నాగమణి, జడ్పీటీసీ ఓబిళినేని శ్రీవరలక్ష్మిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోటిపల్లిలో పలువురు కూటమి నాయకులు, టీడీపీ సీనియర్ నాయకుడు కొప్పల మసేను వెంకన్నను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


రావులపాలెం: గోపాలపురంలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఎమ్మెల్యే బండారు ఇంట వద్ద..

కొత్తపేట: కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వాడపాలెం లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. అభిమానులు, పార్టీ శ్రేణులు, అధికారులు పెద్దఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా బండారు కుటుం బ సభ్యులను వాడపల్లి దేవస్థానం అర్చక బృందం ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో కూటమి నాయ కులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మండపేట: కేపీ రోడ్డులో వున్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు స్వగృహం వద్ద ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, అధికారులు, పలు కుల సంఘాలకు చెందిన వారంతా ఎమ్మె ల్యేను కలిసి సత్కరించారు. పూల బొకేలకు బదులుగా పలువురు పుస్తకాలు అందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండలస్థాయి అధికారులు సర్ప ంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, పలు శాఖల అధికా రులు వున్నారు. టీడీపీ యువనేత లు, వల్లూరి సాయి కుమార్ బాబు, వేగుళ్ల అజయ్ బాబులను కూటమి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన మండపేట నియోజకవర్గ ఇన్ చార్జి వేగుళ్ల లీలాకృష్ణను వల్లూరులో కూటమి నేతలు పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్‌ను పలువురు కూటమి నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మండపేట నియోజకవర్గ ఇన్ చార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తు లను పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అభిమా నులు, అధికారులు వైసీపీ కార్యా లయం వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ పతివాడ నూకదుర్గారాణితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నా రు. వైసీపీ నేతలు, రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ల పట్టాభి రామయ్య లను కూడా పార్టీశ్రేణులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బిక్కిన కృష్ణార్జున చౌదరిని పలువురు నేతలు, అభిమా నులు తదితరులు ఆయన స్వగృహం వద్ద నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

ఆత్రేయపురం: నూతన సంవత్సరాన్ని పురస్క రించుకుని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరామన్ కేక్‌కట్ చేశారు. సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దారు రాజేశ్వరరావు, ఎస్ఐ రాము లకు పలువురు అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయా ప్రాం తాల్లో కూటమి నాయ కుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది.

విజయదుర్గా పీఠంలో పూజలు

రాయవరం: మండలంలోని వెదు రుపాక విజయదుర్గా పీఠంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. వేకువజాము నుంచే అమ్మ వారికి పంచద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిపి లలితా అష్టోత్తర, సహస్రనామాలు, దుర్గా, లక్ష్మి, సరస్వతి అష్టోత్తరాలతో కుంకుమ పూజలు జరి పారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పీఠా ధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. ఆయన చే తుల మీదుగా పీఠం ప్రతినిధులు 2025 క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. భక్తులనుద్దేశించి పీఠాధి పతి గాడ్ మాట్లాడారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రే టర్ వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే సత్యవెంకటకామేశ్వరి, భాస్క రనారాయణ, పెదపాటి సత్యకనకదుర్గ, శ్రీనివాస మూర్తి, బలిజేపల్లి రమ, పీఠం పీఆర్వో బాబి, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని అమ్మవారి ఆలయాలతో పాటు శివాలయాలు, వైష్ణవ ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి.

వెదురుపాకలో దుప్పట్లు, పండ్లు పంపిణీ: మండలంలోని వెదురుపాక జనార్ధనస్వామి ఆలయంలో కాపు ఐక్య సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేద లకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక


ద్రాక్షారామలో ఎంపీ బోస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న గోవిందరాజు తదితరులు

జనార్ధనస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమం లో కాపు ఐక్య సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 60 మందికి వాటిని పంపిణీ చేశారు. ఈ ఏడాది నుంచి ప్రతినెలా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వార


కె.గంగవరంలో ఎంపీపీ పంపన నాగమణికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

న్నారు. కార్యక్రమంలో కాపు ఐక్య సంఘం సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: మండలంలోని ఆయా గ్రా మాల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. గోపా లపురంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి వైసీపీ నాయకులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలిపారు. తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి ఆకుల రామకృ ష్ణకు, నీటి సంఘం అధ్యక్షుడు మైగాపుల పుష్పావతి గురవయ్యానా యుడులకు టీడీపీ శ్రేణులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రావులపాలెంలో మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కపిలేశ్వరపురం: నూతన సంవత్సర వేడుక లను ఆయా గ్రామాల్లో ఘనంగా జరిపారు. మహిళలు ఇళ్ల వద్ద రంగవల్లులతో నూతన సంవత్సరా నికి ఆహ్వానం పలికారు. వల్లూరులో జనసేనపార్టీ మండపేట నియోజ కవర్గ ఇన్‌చార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణకు వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పలువురు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంగరలో శాంతి యాత్ర: మం డలంలోని అంగరలో బుధ వారం శాంతియాత్ర జరిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక రెమా పెంతెకోస్తు నిర్వాహ కుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీస్తు సందేశాలను వినిపించారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక, వెదురుమూడి, నిడస నమెట్ట తదితర గ్రామాల క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు.

ఆలమూరు: ఆలమూరు మండలంలో బుధ వారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరి పారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామ హాలక్ష్మి, ఎంపీడీవో ఎ.రా జులకు పలువురు ఉద్యో గులు, నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకులు పలు వురు ఎమ్మెల్యే బండారు స త్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్‌లను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఆలమూరులో నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

గ్రామ సచివాలయ భవనం ప్రారంభం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆత్రేయపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం గ్రామంలో నిర్మించిన సచివా లయ భవనం అసంపూర్తిగా నిలిచి పోయింది. అప్పట్లో రూ.35లక్షలతో నిర్మించిన ఈ భవనాన్ని ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభిం చారు. సచివాలయ సిబ్బంది శిథిల హాస్టల్ భవనంలో పాలన సాగిస్తు న్నారు. ఇటీవల అసంపూర్తిగా సచి వాలయ భవనం, శిథిల భవనంలో సచివాలయం అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పందించారు. పనులు పూర్తి చేసి సచివాలయంలోకి వెళ్లాలని ఆదేశా లు జారీ చేశారు. దీంతో త్వరితగ తిన అసంపూర్తి పనులు పూర్తి చేశారు. బుధవారం ఎంపీడీవో వెంకటరామన్, సర్పంచ్ గెడ్డం సుధ సచివాలయాన్ని ప్రారం భించారు.


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో రామన్


ప్రమాణ స్వీకారం చేస్తున్న వాసవీ వనితా క్లబ్

వాసవీ వనితా క్లబ్ నూతన కార్యవర్గం

ఆలమూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వాసవి వనిత క్వీన్స్ ఆలమూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆలమూరులో బుధవారం నిర్వహించారు. ఆలమూరు వాసవి వనిత క్వీన్స్ అధ్యక్షురా లిగా టి.సాయిలక్ష్మి, కార్యదర్శిగా వైసంతోషి, కోశాధికారిగా కె.శారద ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి సత్కరించారు. కడియం మండ లం దుళ్ల డైమండ్ క్లబ్ అధ్యక్షుడిగా వై.నాగేశ్వరరావు, కార్యదర్శిగా వై.సీతామహా లక్ష్మి, కోశాధికారిగా పీవీ రమణారావు బాధ్య తలు స్వీకరించారు. పెదపళ్ల క్లబ్ అధ్యక్షురా లిగా కె.మంగాదేవి, కార్యదర్శిగా పి.విజయ, కోశాధికారిగా కె.భారతి ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా విద్యా సం కల్ప, కాళ్లకూరి ప్రవీణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

పోస్టల్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురం టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎఫ్‌ఎన్‌పీవో పోస్టల్ యూనియన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమలాపురం డివిజన్ పోస్టల్ ఎస్పీ ఆర్.నవీన్‌కుమార్ బుధవారం కార్యాల యంలో ఆవిష్కరించారు. పోస్టల్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేశారు.


చింతలూరు వెంకటేశ్వరస్వామి

వైభవంగా లక్షతులసి పూజ

ఆలమూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని చింతలూరు నూకాం బికా అమ్మవారి ఆలయంలో లక్షతులసి పూజ నిర్వహించారు. ఆలయ నిర్వహకులు ద్విభా ష్యం కాశీవిశ్వనాథశర్మ, అల్లంరాజు భరణీల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్షతులసి పూజను అర్చకస్వాములు శాస్త్రోక్తంగా జరి పించారు. ముందుగా స్వామివారికి అభిషే కాలు, ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం తులసి దళాలతో లక్షతులసి పూజను చేశారు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నాలుగు లైన్ల రోడ్డు ఏర్పాటుతో కోనసీమ అభివృద్ధి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కత్తిపూడి నుంచి ఒంగో లు నేషనల్ హైవే రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా డీపీఆర్‌ని ఆదేశించడం పట్ల ము మ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ మాజీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు హర్షం వ్యక్తం చే శారు. ఈరోడ్డు ముమ్మిడివరం నియోజకవ ర్గం పరిధిలో 60కిలోమీటర్ల మేర ఉంటుంద ని, దీనివల్ల పారిశ్రామికంగా ఈప్రాంతం అ భివృద్ధి సాధిస్తుందన్నారు. యానాం-ఎదుర్లం క మధ్య గోదావరి నదీపాయపైనా మరో వా రధి నిర్మాణం, మురమళ్ల గోదావరిపై కూ డా మరో వంతెన నిర్మాణం జరుగుతుంద న్నారు. ఈరోడ్డు రావడానికి కారణమైన సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్‌క ల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎంపీ గంటి హరీష్‌మా ధుర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున దొర బాబు కృతజ్ఞతలు తెలిపారు.


సిబ్బందికి హెల్మెట్లు అందిస్తున్న కొత్తపేట డీఎస్పీ గోవిందరావు

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

కొత్తపేట, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకాన్ని అలవాటు గా చేసుకోవాలని కొత్తపేట డీఎస్పీ వై.గోవింద రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన సిబ్బం దికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్లు ధరించే అలవాటును తన సిబ్బంది నుంచే ముందుగా చేపట్టాలని ఈ కార్యక్రమాన్ని నిర్వ హించినట్టు తెలిపారు. వాహనదారులు హెల్మె ట్ ధరించక రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్‌పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో రావులపాలెం సీఐ శేఖర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మోడరన్ విద్యా సంస్థలో మ్యాగజైన్ ఆవిష్కరణ

రామచంద్రపురం(ద్రాక్షారామ),జనవరి 1(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురంలో మోడరన్ విద్యా సంస్థలో బుధవారం ఆర్డీవో అఖిల మోడరన్ మ్యాగజైన్ ఆవిష్కరించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిం చేలా మ్యాగజైన్ రూపొందించడం అభినందనీయమని ఆర్డీవో అఖిల పేర్కొ న్నారు. కార్యక్రమంలో మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ జీవీరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రా జేష్, అకడమిక్ డైరెక్టరు సాయిరాం, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపాల్ పీఎస్ ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సీహెచ్ శ్రీనివాస్, మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.


మ్యాగజైన్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో అఖిల

ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలుచేయాలి

ముమ్మిడివరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మోటారు సైకిల్ మెకానిక్‌లకు ప్రభుత్వం ప్ర త్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ముమ్మిడివరంలోని శ్రీసిద్ధివినాయక మోటా రుసైకిల్ మెకానిక్ యూనియన్ సమావేశం డిమాండ్ చేసింది. ముమ్మిడివరం వ్యవసా య మార్కెటింగ్ కమిటీ కార్యాలయ ఆవరణ లో బుధవారం మెటారు మెకానిక్ యూనియ న్ సంఘ సమావేశం జరిగింది. సమావేశం లో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. సం ఘ అధ్యక్షుడిగా బొక్కా వెంకటేశ్వరరావు, ఉ పాధ్యక్షుడిగా టేకి వెంకన్నబాబు అలియాస్ శ్రీను, కార్యదర్శులుగా దంగేటి రాంబాబు, దొంగ వెంకటేశ్వరరావులతో పాటు పలువురి తో కార్యవర్గ ఎన్నిక జరిగింది. అనంతరం జ రిగిన సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశ పెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. మెటారు మెకానిక్‌లంతా సంఘటితంగా ఉండి సమస్య లపై పోరాటం సాగించాలన్నారు. మండలం లోని 50మంది మెటారుసైకిల్ మెకానిక్‌లకు రూ.2లక్షల ప్రమాదబీమా, ఇన్సూరెన్సు చే యించారు. అమలాపురం బ్యాంక్ ఆఫ్ బరో డా మేనేజర్ బొక్కా సుభాష్‌కుమార్, మెకాని క్‌లు పాల్గొన్నారు.


బుద్ధావతారంలో వేంకటేశ్వరస్వామి

బుద్ధావతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): దశా వతార ఉత్సవాలను పురస్కరించుకుని బుధ వారం రాయవరం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బుద్ధావతారంలో పూజలం దుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, తిరుప్పావై పారాయణం, తులసి దళ అర్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపి భక్తులకు తీర్థ ప్రసా దాలు అందించారు. ఆంగ్ల నూతన సంవ త్సరాన్ని పురస్కరించుకుని భక్తులు స్వామివా ర్ని దర్శించుకునేందుకు బారులుతీరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర బాబు, పెద్దింటి కృష్ణమాచార్యులు, భక్త సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో స్వామివారిని దర్శించుకున్న స్వామిజీ

అంతర్వేది, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అం తర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయా నికి నోయిడాకు చెందిన చిన్మయి మిషన్ పీ ఠాధిపతి చింద్రూపానందస్వామిజీ బుధవా రం వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. 40మంది ఆశ్రమ విద్యార్థులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించుకున్నారు. అనంతరం స్వామివారి ఆల యంలో భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అం దించారు. కార్యక్రమంలో నల్లా చారిటబుల్ ట్రస్టు అధినేత నల్లా సత్యకిరణ్‌ప్రసాద్, ఆల య సిబ్బంది పాల్గొన్నారు.